# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 15, డిసెంబరు, 2014

ప్రముఖ సిని సంగీత దర్శకుడు చక్రి మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన చక్రి మరణం తెలంగాణ రాష్ట్రానికి, సినిమా పరిశ్రమకు తీరని లోటు అని ముఖ్యమంత్రి అన్నారు. జైబోలో తెలంగాణ సినిమాలో తాను రాసిన మాయలు చేస్తున్రు అనే పాటకు కూడా చక్రి సంగీతాన్ని అందించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. మరెంతో భవిష్యత్తు ఉన్న చక్రి మరణం అత్యంత దురదృష్టకరమని అన్నారు. మధురమైన సంగీతంతో అనేక అవార్డులతో పాటు అభిమానుల మన్ననలు కూడా పొందారని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ కళాకారులు ఇప్పుడిప్పుడే వృద్ధిలోకి వస్తున్న తరుణంలో సినీ పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొంది, ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన చక్రి మరణించడం బాధాకరమన్నారు. చక్రి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

---

సిపిఆర్ఓ టు సిఎం